# ఎమ్మెస్వీ కథలు



ఎమ్మెస్వీ గంగరాజు

# MSV Kadhalu

By

**MSV Ganga Raju**

First Published: July, 2016

© Author

**MSV Ganga Raju**
Jagannathpur,
Post : GIRISOLA-761009
Ganjam District, Odisha.
Phone : 7381535677, 9040980214
e-mail: msvgangaraju@gmail.com

Copies: 500

Price: Rs. 100/-

Published by:
**J.V. Publications**
Hyderabad - 500 029
jyothivalaboju@gmail.com

Cover Design:
**Mannem Sarada**

DTP & Type Setting:
**K. Ravi Prabha**,
Cell: 96666 08835

*Printed at:*
**Karshak Art Printers,**
Vidyanagar, Hyd.44

*Books available at:*
**Jyothivalaboju**
Phone: 80963 10140

All Major Book Shops

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | బంధం | 15 |
| 2. | ఇది కథ కాదు | 23 |
| 3. | కాదంబరి | 31 |
| 4. | మంత్రాలకు 'చింత' కాయలు! | 37 |
| 5. | నానాటికి తీసికట్టు... | 42 |
| 6. | ప్రసూన | 49 |
| 7. | రాములమ్మ బావి | 57 |
| 8. | శ్రీమంతుడు | 65 |
| 9. | వెలుగులో చీకటి | 75 |
| 10. | విలువలు | 82 |
| 11. | రాజ్యం వీరభోజ్యం | 88 |
| 12. | పండుగ | 97 |
| 13. | జిహ్వాచాపల్యం | 105 |
| 14. | కార్యసాధకులు | 110 |
| 15. | (దా)రుణభావన | 115 |
| 16. | నూటికొక్కరు | 120 |
| 17. | కిం కర్తవ్యం? | 126 |
| 18. | కుమారసంభవం | 132 |
| 19. | కిటుకు | 138 |

20. పాపం...! 'ఎమ్డీ'గారి భార్య 143

21. అసలు సంగతి 148

22. అరణపు కవి 152

23. నీతో... 158

24. ధర్మో రక్షతి రక్షితః 163

25. కల్పన 169

26. ఓసి నా గడుసు గజలక్ష్మి 175

27. జీవనజ్యోతి 182

28. దీక్ష 188

29. వెలుగురేఖలు 194

30. అమ్మమనసు 200

31. హుళా హుళి 206

32. తృప్తి 211

33. మహానుభావుడు 217

# బంధం

రైలు దిగగానే శేఖర్ నవ్వుతూ ఎదురొచ్చాడు ప్లాట్‌ఫారం మీద. అమ్మాయి మాత్రం కనిపించడం లేదు. ఎం.డీ పట్టా చేతికందడం, ప్రభుత్వ ఉద్యోగం రావడం కొన్ని రోజుల వ్యవధిలో జరిగిపోయింది సునందకి. తనకి ఉద్యోగం వచ్చిన కొద్దిరోజులకే బదిలీపై మేం సింగపూర్ వెళ్లిపోయాం. అంత కాలం సునందని విడిచి ఉండలేదు ఇదివరకెన్నడూ. సునంద కోసం మేం పడుతున్న ఆరాటం గమనించినట్టున్నాడు శేఖర్.

"సునందకి హాస్పిటల్లో వర్క్ ఎక్కువగా ఉందిట. తను రాలేనని, మిమ్మల్ని రిసీవ్ చేసుకోమని నాతో చెప్పింది నిన్న ఉదయం" అన్నాడు సంజాయిషీ ఇస్తున్నట్టు .

మేం వస్తున్నామంటే ఎగిరి గంతులేయవలసిన పిల్ల ఇలా నిర్లిప్తంగా ప్రవర్తించడం ఏదో మూల మనసుని కలచివేస్తోంది.

"శేఖర్, అమ్మాయి కులాసాగానే ఉంది కదా!" అన్నాను అనుమానంగా. ఆ క్షణంలో 'అమ్మాయికి నలతగా ఉంది. అందుకే రాలేకపోయింది' అని శేఖర్ అంటే మనసుకి కాస్త ఊరట కలిగేది. కొన్ని సందర్భాలలో దుర్వార్తలు కూడా సాంత్వనం కలిగిస్తాయి కాబోలు!

"అబ్బే! అలాంటిదేమీ లేదు. అమ్మాయి క్షేమంగా ఉంది" అన్నాడు శేఖర్ నా ఊహలకి తెర దించుతూ. అతడి మాటలు మరి కాస్త కృంగదీశాయి నన్ను.

తనని చూడాలని సరాసరి సింగపూర్ నుండి వచ్చిన మాకు సునంద వైఖరి కాస్త నిరుత్సాహం కలిగించింది.

"అమ్మా, నెలకోసారైనా మీరు నా దగ్గరకి వచ్చి వెళ్తూ ఉండాలి. మిమ్మల్ని విడిచి ఉండడం నాకు అదోలా ఉంటుంది." సరిగ్గా సంవత్సరం క్రితం తనని ఈ ఊళ్లో విడిచిపెట్టి మేం రైలెక్కుతూండగా సునంద దిగులుగా ముఖం పెట్టి అన్న మాటలవి!

కలత చెందిన మనసుతో ఇంటికి బయలుదేరాం స్టేషన్ నుండి. హాస్పిటల్ కాంపౌండ్‌లోనే స్టాఫ్ క్వార్టర్లున్నాయి. సునందతో బాటు మరో ముగ్గురు డాక్టర్లూ, పదిమంది ఇతర ఉద్యోగులూ ఉంటున్నారట! హాస్పిటల్ పెద్దదే! అయితే, ఏజెన్సీ ప్రాంతం కనుక మరో లోకంలో ఉన్నట్టుంటుంది.

ఇంట్లో సునంద లేకపోవడం వలన ఇల్లంతా బోసిపోయినట్టుంది.

"మీరు స్నానాలు చెయ్యండి. ఓ గంటలో నేను వస్తాను. లంచ్ మా ఇంట్లో ఏర్పాటు చేశాను. సునంద వచ్చేసరికి ఆలస్యం అవుతుంది" అన్నాడు శేఖర్.

నాలో పూర్తిగా నిస్సత్తువ ఆవహించింది. "శేఖర్, అమ్మాయి సాయంత్రం దాకా రాదా? అసలు తను ఊళ్లోనే ఉందా? " అన్నాను దిగులుగా. తను ఊళ్లో ఉండి ఉంటే స్టేషన్‌కి తప్పక వచ్చేదని నా నమ్మకం.

"ఓ పేషెంట్‌ని తీసుకుని పట్నం వెళ్లింది. సాయంత్రం వరకూ రాలేక పోవచ్చు" అన్నాడు గుంభనగా మావద్ద అతడు ఏదో విషయాన్ని దాచి పెడుతున్నాడు. పరిపరి విధాలు ఆలోచిస్తోంది మనసు.

మనసులోని ఆందోళనని అణచుకోలేకపోయినట్టున్నారు ఆయన కూడా. "శేఖర్, అమ్మాయి క్షేమమే కదా! ముగ్గురు మగ డాక్టర్లుండగా అమ్మాయి ఒక్కర్తే వెళ్లవలసివచ్చిందా?" అన్నారు.

"అయ్యో! అలా ఎందుకనుకుంటున్నారు? అమ్మాయి క్షేమంగా ఉంది. ఆంబులెన్స్ తీసుకుని వెళ్ళింది. సాయంత్రం సరికి వచ్చేస్తుంది. నిన్నటినుండి ఇక్కడి సెల్ టవర్ పని చెయ్యడం లేదు. లేకపోతే ఈ సరికి కనీసం పదిసార్లయినా మీకు ఫోన్ చేసి ఉండేది" అన్నాడు బయలుదేరుతూ.

మేం ఇద్దరం మౌనంగా సోఫాలో కూలబడ్డాం. అతడు కారు తీసుకుని వెళ్ళిపోయాడు.

# మంత్రాలకు 'చింత'కాయలు!

"ఏవండీ, ఈ విషయం విన్నారా?" అంటూ ఎదురొచ్చింది అలివేలు సాయంత్రం ఆఫీస్‌నుండి నేను ఇంటికి రాగానే.

"ఈ విషయమా? ఈ-మెయిలు లా 'ఈ-విషయమొ'కటి ఉందా, ఏమిటి?" అన్నాను బూట్లు విప్పుకుంటూ.

"మీకంతా వేళాకోళమే! మీరనుకుంటున్న 'ఈ-విషయం' కాదు!"

"ఇంకే విషయం?"

"ఎల్లుండి నుండి మన కాలనీలో వారం రోజుల పాటు 'చండీయాగం' చేస్తారట!"

"చండీయాగమా? ఎందుకట? అయినా, కాలనీ స్త్రీలంతా ఇంచుమించుగా ఆ దేవేరి అంశవాళ్ళే కదా!"

"కాలనీవాసులంతా సుఖసంతోషాలతో ఉండాలని" అంది మంచినీళ్ల గ్లాసందిస్తూ.

"ఎవరింట్లో 'చండి'ని వాళ్ళు ప్రసన్నం చేసుకుని మెసలుకుంటే చాలు! ఇంట్లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయి. నేను మెసలుకోవడం లేదూ! మళ్లా వేరే దేవేరి యాగం దేనికి?" అన్నాను నీళ్ళు త్రాగి ఖాళీ గ్లాసు క్రింద పెడుతూ.

"అంటే నేను 'చండి'లా కనిపిస్తున్నానా మీకు?"

"అబ్బే, ఊరికే అన్నానులే! ఇంతకీ మనకి చందా ఎంత వేసారేమిటి?" అన్నాను కుర్చీలో రిలాక్స్ అవుతూ.

"వెయ్యి రూపాయలు!"

"సరే, ఇచ్చేద్దాం."

"జరగబోతున్న అనర్థాన్ని గుర్తించలేకపోతున్నారు!" నా కళ్లలోకి చూస్తూ అంది నా ఎదురుగా కూర్చుంటూ.

"అనర్థమా?" కుతూహలంగా అడిగేను.

"మన ఇంటి ఎదుట ఖాళీస్థలంలో ఈ యాగం నిర్వహిస్తారట. రాత్రి, పగలు – ఇరవై నాలుగ్గంటలూ లౌడు స్పీకర్ల హోరు! వారం రోజులు భరించ గలమా! ముఖ్యంగా మీరు!" దిగులుగా ముఖంపెట్టి అంది అలివేలు.

వాస్తవాన్ని గ్రహించగలిగేను! "అవును సుమీ, వారం రోజులు భరించడం కష్టమే మరి!" అన్నాను నీరసంగా.

"మన కాలనీ పీచుగెడ్డం సెక్రెటరీ మీతో మాట్లాడడానికి ఇప్పుడు వస్తాడట." జాగ్రత్త పడండి అని హెచ్చరిక జారీ చేసినట్టు ముఖంపెట్టి ఆవిడ వంటింట్లోకెళ్లింది.

నేను ఆలోచనలో పడ్డాను. ఎప్పటి నుండి నాలో ప్రవేశించిందో తెలియదు కాని 'సౌండ్ ఫోబియా' జాడ్యం ఈ మధ్య నాలో పెచ్చుపెరిగిపోయింది. జనంతో కిటకిటలాడే సినిమాహాళ్ళకీ, పెళ్లిళ్ళకీ, ఫంక్షన్లకీ వెళ్లడం మానుకున్నాను. ఈ మానసిక వ్యాధికి మందేమైనా ఉందేమోనని ఆ మధ్య ఓ డాక్టరు మిత్రుడి క్లినిక్‌కి వెళ్లేను. విషయమంతా సావధానంగా విని నర్స్‌ని పిల్చి కాటన్ తెమ్మన్నాడు. ఏదో ఇంజెక్షనిస్తాడనుకున్నాను. ఆమె తెచ్చిన కాటన్ నాకిస్తూ, 'అటువంటి పరిస్థితి ఎదురైనప్పుడు దీనిని రెండు చెవులలో పెట్టుకో' అని సలహా ఇచ్చి ఓ వంకర నవ్వు నవ్వేడు.

వారం రోజులు లౌడ్‌స్పీకర్ల మోత, భక్తుల కోలాహలం! తలచుకుంటే వెన్నులో వణుకు పుడుతోంది. ఆలోచనల్ని చించి, చించి ఒక నిర్ణయానికొచ్చాను.

అలివేలు కాఫీ కప్పుతో వచ్చింది. ఆవిడ ముఖంలో విచారరేఖలు పొరాడుతూనే ఉన్నాయి.

"అలివేలూ, ఆణిముత్యమా! దిగులుపడకు. తరుణోపాయం ఆలోచించాను" అన్నాను కాఫీ కప్పు అందుకుంటూ.

# రాములమ్మ బావి

"నాకసలు పెళ్లి చేసుకోవాలనే లేదురా."

మిత్రుడి కెదురుగా సోఫాలో కూర్చొని కాఫీ చప్పరిస్తూ అన్నాడు మూర్తి.

ఉలికిపడ్డాడు రాజు.

"అబ్బా! మళ్లా మొదటికొచ్చావూ!? సలక్షణమైన సంబంధం. అమ్మాయి అప్సరసలా ఉంది! రైల్వేలో ఆఫీసర్ ఉద్యోగం! ఇంత కన్నా ఏం కావాలిరా?" చురచురలాడేడు.

"అమ్మాయి నచ్చకపోవడం కాదు కారణం.."

"కాకపోతే మరేమిటి? పెళ్లిచూపుల్లో వాళ్లు చేసిన మర్యాదలన్నీ మహదానందంగా స్వీకరించాం. కాకినాడ కాజాలూ, కాజూ పకోడీలూ కడుపారా ఆరగించాం. ఇప్పుడు 'మీ అమ్మాయి నచ్చలేద'ని ఎలా చెప్పగలం? ఆమెలో ఏ లోపం ఉందని ఎత్తి చూపెడతాం ?" చిందులేసాడు రాజు.

"అవునన్నయ్యగారూ, కట్నం ఎలాగూ అక్కరలేదని ముందే చెప్పాం. 'ఫలానా' కారణం చేత అమ్మాయి నచ్చలేదని చెప్పడానికి అవకాశమే లేదు. అమ్మాయి కుందనపు బొమ్మలా ఉంది." అప్పుడే వచ్చిన రాణి భర్త మాటలకు వంత పలికింది.

"నేను నీకు సమాధానం చెప్పలేనురా రాజూ. బామ్మ పోరు పడలేక పెళ్లి చూపులకి వచ్చాను. ఏదో వంక పెట్టి అమ్మాయి నచ్చలేదని చెప్పేద్దామనుకున్నాను.

కాని ఇప్పుడా అమ్మాయిని చూసిన తర్వాత ఏ సాకూ చెప్పలేని స్థితిలో ఉన్నాను. ప్లీజ్, ఎలాగోలా ఈ గండం గడిచేటట్టు చూడరా" ప్రాధేయపడ్డాడు మూర్తి.

రాజూ, రాణీ ముఖాముఖాలు చూసుకున్నారు. రాజు హావభావాలు ఆకళింపు చేసుకున్న రాణి లేచి లోపలకి వెళ్లిపోయింది.

"ఒరే, మూర్తీ! నీ వాలకం చూస్తూంటే నాకో సందేహం కలుగుతోంది. కొంపదీసి నువ్వు 'సమరం'గారి పేషెంటువి కాదు కదా!?" అన్నాడు రాజు మెల్లగా.

"ఛ! నువ్వూ, నీ వెధవ అనుమానాలూ!" కసురుకున్నాడు మూర్తి.

"మరి ఈ మేరేజ్ ఫోబియా ఏమిటిరా, తండ్రీ? మీ అమ్మా, నాన్నా ఢిల్లీలో ఉద్యోగాలు వెలగబెడుతూ నీ పెళ్లి గూర్చి పట్టించుకోరు. ఇక్కడ, వచ్చిన సంబంధాలన్నీ ఏదో వంక పెడుతూ తిరస్కరిస్తున్నావు నువ్వు. ఇప్పటికే నీకు ఇరవై తొమ్మిది దాటుతోంది. ముదురు బెండకాయవైపోతున్నావ్! 'అబ్బాయి ఇంత కాలం పెళ్లి చేసుకోకుండా ఎందుకుండిపోయాడు? ఏదైనా లోపమా?' అని ఆడపిల్లని కన్నవారు ఆలోచించుకునే పరిస్థితి ఏర్పడుతుంది ఇంకా ఆలస్యమైతే. చూస్కో మరి." భయం బూచిని ప్రదర్శించాడు రాజు.

"ఫర్వాలేదు. జీవితాంతం బ్రహ్మచారిగానే ఉండిపోతాను" అన్నాడు మూర్తి అతడి మాటలకడ్డుపడుతూ.

"షటప్! వెధవ కబుర్లు చెప్పకు. సలక్షణమైన ఉద్యోగం చేసుకుంటున్నావు. ఆమె కూడా మంచి ఉద్యోగస్తురాలు. పిల్లా పాపలతో హాయిగా సంసారం చేసుకోకుండా ఈ మెట్ట వైరాగ్యమేమిటి? ఇంతకీ పెళ్లిపట్ల ఈ విముఖతకి కారణమేమిటో చెప్పు. కారణం సహేతుకమైనదనిపిస్తే నేను ఒత్తిడి చెయ్యను. చివరి అస్త్రం ఎలాగూ ఉండనే ఉందిగా – జాతకాలు పడకపోవడం!" అన్నాడు రాజు అనునయంగా.

కొంతసేపు మౌనం వహించాక, "అలా డాబా మీద కెళ్దాం, రా" అన్నాడు మూర్తి లేచి నిలబడి.

మనసులోని శంకని మూర్తి బహిర్గతం చేయడానికి సన్నద్ధుడవడం రాజుకి ఊరట కలిగించింది. "సరే, పద.ః" అంటూ డాబా మీదకు దారి తీసాడు.

❖ ❖ ❖

# విలువలు

ఆ ఊరు నాకొక కాశీపురి!

ఆ ఇల్లు అన్నపూర్ణాదేవితో కొలువై ఉన్న విశ్వనాధుని ఆలయం!!

మెల్లగా నడుస్తూ బయలుదేరాను ఆ ఇంటిని వెతుక్కుంటూ లంచ్ అవర్లో. యాంత్రికంగా అడుగులు పడుతున్నాయి.

సుమారు పదిహేను సంవత్సరాల క్రితం ఆ వీధి నాకు సుపరిచితమైనది. ఇప్పుడు వీధిలో మార్పు కనిపిస్తోంది. పాత కాలంనాటి ఇళ్ల స్థానాలలో ఆధునిక భవనాలు వెలిశాయి. కొన్ని పాత దుకాణాలు వాటి వాటి స్థానాల్లోనే ఉన్నాయి కాని ఆధునిక హంగులు అమర్చుకున్నాయి. మాష్టారుండే పెంకుటింటి కోసం వెతుకుతున్నాయి కళ్లు. ఇప్పుడు ఆ ఇంటిలో మాష్టారు లేరని తెలుసు. అయినా ఆ ఇంటినోసారి చూడాలని తహతహలాడుతోంది మనసు.

చదువైపోయిన తర్వాత కూడా ఆ ఇంట అడుగుపెట్టగానే ఒక శాంతిధామంలో కొచ్చినట్టుండేది.

ఆ ఇల్లు ఒక గురుకులం, ఒక దేవాలయం – ఆ రోజుల్లో మాకు! గాంధీ గారిని మేం చూడలేదు. ఆయన గూర్చి విన్నాం. 'ఇటువంటి వ్యక్తిత్వం గల మూర్తి చీమూనెత్తురుతో ఉన్న మనిషిగా ఈ భూమి మీద సంచరించాడా! అని భావితరాలవారు అబ్బురపడతార'ని ఐన్‌స్టీన్ అన్న మాటలూ విన్నాం. సత్యనిష్ఠలోనూ, సత్ప్రవర్తనలోనూ మాష్టారిలాగే గాంధీగారుండే వారేమో

(గాంధీగారిలా మాష్టారు కాదు!) అని అనుకునేవాళ్లం. నేను ఇప్పటికీ అనుకుంటూ ఉంటాను – మాష్టారి వ్యక్తిత్వం గూర్చి చెప్తే నా పిల్లలు నమ్మలేరేమో అని.

నేను శోధిస్తున్న ఇల్లు నాకు గోచరమవ్వడం లేదు. అప్పుడు గుర్తుకొచ్చింది. మాష్టారి ఇంటికెదురుగా ఓ పొగాకు వ్యాపారి డాబా ఇల్లుండేది. ఎదురుగా నిలబడితే పొగాకు వాసన తగిలేది. ఆ డాబా ఇల్లు యాధాతథంగానే ఉంది. ఎదురుగా వెళ్లి నిలబడ్డాను. అప్పట్లో వెలువడే పొగాకు వాసన యథాతథంగా సోకింది. డాబా ఇంటికెదురుగా ఉండే పెంకుటిల్లు మాత్రం మాయమైంది! చాక్లెట్ ముక్కలాంటి అందమైన భవనం అవతరించింది! ఆ భవన సౌందర్యాన్ని ఆస్వాదించలేకపోతున్నాను. పెంకుటిల్లు మాయమైందనే వ్యధలో ఉన్నాను.

మెల్లగా గేట్ తెరచుకుని వీధి వరండాలోకొచ్చాను. అలికిడి విని ఓ పెద్దాయన తలుపు తెరుచుకుని వరండాలో కొచ్చాడు.

నన్నోసారి నిశితంగా పరిశీలించి "ఎవరు కావాలి?" అన్నాడు.

పరిచయం చేసుకున్నాను. సాదరంగా లోనికి ఆహ్వానించి సోఫా చూపించి కూర్చోమన్నాడు. లోనికెళ్లి షర్ట్ వేసుకుని వచ్చి నా ఎదురుగా మరో సోఫాలో కూర్చున్నాడు.

"ఈ ఇంట్లో... అదే, ఇక్కడ వేరే ఇల్లుండేది... జగన్నాధం మాష్టారని...." తడబడుతూ అంటూ ఉండగా అతనే కల్పించుకుని అన్నాడు.

"అవునండీ, ఆయన ఇక్కడే ఉండేవారు. భార్య చనిపోవడంతో ఇల్లు అమ్మేసి బెంగుళూరులో ఉన్న అమ్మాయి దగ్గర కెళ్లిపోయారు. ఆ ఇంటిని మేం కొనుక్కుని పడగొట్టి కొత్తగా దీనిని కట్టుకున్నాం. నేను తహసిల్దారుగా చేసి రిటైరయ్యాను. అబ్బాయి అమెరికాలో ఉన్నాడు" అన్నాడు నా సంశయాలన్నింటినీ పటాపంచలం చేసేస్తూ.

'అన్నపూర్ణమ్మ అంతర్ధానమైంది! విశ్వనాథుడు తరలి వెళ్లిపోయాడు!!' బాధతో మూల్గింది మనసు.

పనమ్మాయి రెండు కప్పుల్లో కాఫీ తీసుకుని వచ్చింది. ఒక కప్పు నా కందిస్తూ అన్నాడు – "ఆయన గూర్చి చాలా చాలా విన్నాం. చాలా మంచి మాష్టారుట! మీలాగే ఒకరూ, ఇద్దరూ వస్తూ ఉంటారు ఆయన్ని వెతుక్కుంటూ....."

"అవునండీ, ఆయన మాకు దైవంలాంటివారు!" అన్నాను కాఫీ చప్పరిస్తూ.

# పండుగ

"శ్రీకంఠ చాప ఖండన
పాకారి ప్రముఖ వినుత భండన
విలసత్ కాకుత్స్థవంశ మండన
రాకేందు యశో విశాల రామనృపాల"–

శ్రీరామచంద్రుడంటే ఎంత ఇష్టమో పోతనగారి ఆ పద్యం కూడా అంతే ఇష్టం జగన్నాథం మాస్టారికి. ఇంట్లోంచి బయటకు వెళ్లేటప్పుడు ఆ పద్యం ఒకసారి చదువుకుని గోడకి వేలాడుతున్న రామపట్టాభిషేకం పటానికి దండం పెట్టుకుని మరీ వెళ్లడం అలవాటు ఆయనకి. చాలా సంవత్సరాల క్రితం కట్టించిన పటం అది. పటంలో బొమ్మలు మసకబారాయి. లక్ష్మణస్వామి ముఖం పూర్తిగా, వింజామరం వీస్తున్న శత్రుఘ్నుని కిరీటం సగం చెరిగిపోయాయి. పటం వెనుక ఎప్పుడో నీళ్ల చుక్కలు పడి దండం పెడుతూ కూర్చున్న ఆంజనేయుని చేతులు వెనుక అట్ట సొట్టపడటం వలన చచ్చుపడిపోయినట్టు కనిపిస్తూ ఉంటాయి. పటానికున్న బూజు దులిపేటప్పుడు జగన్నాథం మాస్టారు ఆ అట్టకి పడ్డ సొట్టని వెనుకనుండి కొద్దిగా వేలుతో నొక్కి ఆంజనేయుని చేతులు సక్రమంగా కనిపించడం చూసుకుని తృప్తిపడతారు. అట్టకి నొక్కి పట్టి ఉన్న వేలు తీసెయ్యగానే మళ్లా ఆంజనేయుని చేతులు చచ్చుపడిపోతాయి.

ఈసారి దండం పెడుతున్నప్పుడు మాత్రం మాస్టారి మనసు నొచ్చుకుంది. ఏదో తప్పు చేసినట్టు మనసు మూలిగింది. ఎప్పుడూ నిర్మలమైన మనసు, భక్తితో మొక్కే మాస్టారు ఈసారి మొక్కడంలో ఏదో అభ్యర్థన ఇమిడి ఉండడమే దానికి కారణం. తన ప్రయత్నం సఫలం చేయమనేదే ఆ అభ్యర్థన!

'ఫలాపేక్షతో నా దైవాన్ని మొక్కుతావా?' అనేలా ఆంజనేయుడు తనని కోపంగా చూస్తున్నట్టనిపించింది.

'వెర్రివాడా! నిష్కళంకమూర్తి సాకేతరాముణ్ణి మొక్కే విధమా ఇది?' అన్నట్లుగా ఉన్నాయి భరతుని చూపులు!

ఆ పుణ్యదంపతులిద్దరూ మాత్రం చిరునవ్వుతో అభయహస్తమిస్తూనే కనిపించారు.

'క్షమించు స్వామీ' అనుకుని పెద్ద తప్పు చేసినవానిలా తలదించుకుని వసారాలోకొచ్చారు మాస్టారు.

"ఆ చిరుగు చొక్కా బదులు పెట్టెలో ఉన్న మంచి చొక్కా వేసుకుని వెళ్లకూడదుటండీ!" జానకమ్మగారు నట్టింట్లోంచి గుర్తుచేశారు. మేకుకి తగిల్చిన చొక్కా తీసేటప్పుడోసారి చిరిగింది. ఆవిడ వేసిన చేతికుట్టు 'ఎల్' ఆకారంలో ఎడమ భుజం క్రింద స్పష్టంగా కనిపిస్తోంది. ఉన్న మూడు చొక్కాల్లో అది ఒకటి కనుక దానిని వాడుకలోనే ఉంచారు. ఆ విషయం ఆవిడకి తెలుసు. అయితే ఆ రోజు ముఖ్యమైన పనిమీద వెళ్తున్నారు కనుక చిరుగుచొక్కా అపశకునమని ఆవిడ భయం!

"ఫర్వాలేదు. ఆ చొక్కా రేపు అల్లుడు వచ్చినప్పుడు వేసుకుంటా, ఉండనీ" అని వీధి మెట్టు దిగారు మాస్టారు.

జగన్నాథం మాస్టారు ఎలిమెంటరీ స్కూలు టీచరుగా రిటైరై పది సంవత్సరాలు దాటింది. ఒక్క కూతురు తప్ప 'నా' అనే వారెవ్వరూ లేరు. ఉన్న ఒక్క పెంకుటిల్లు కూతురు పెళ్లి ఖర్చులకు అమ్మేసి అద్దె ఇంటిలో కొద్దిగా వచ్చే పెన్షన్‌తో కాలం గడుపుతున్నారు. ఆ ఇంటిలో వాళ్లిద్దరే ఉంటారు. కూతురు భర్తతో అమెరికాలో ఉంటోంది. వాళ్లిద్దరికీ బయట ప్రపంచంతో సంబంధం లేదు. నెలకోసారి అమెరికానుండి ఫోను వస్తుంది ఎదురింటి ప్లీడరుగారికి. మాస్టారు మాత్రం వెళ్లి మాట్లాడుతారు కూతురితోనూ, అల్లుడితోనూ. ఆయన వచ్చాక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/MSV+Kathalu**

* * *